

సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక గ్రీవెన్స్

ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ శివన్నారాయణ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ చక్కని వేదిక అని జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఉద్యోగుల నుంచి అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ఉద్యోగులకు కార్యాలయంలో, వ్యక్తిగతంగా ఇబ్బందులుంటే గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటే స్వేచ్ఛగా పనిచేయగలరన్నారు. ఉద్యోగులు సర్వీసు మేటర్స్, పెన్షన్ సమస్యలు, ఆర్థిక పరమైన అంశాలు, క్రమశిక్షణ కేసులు, మెడికల్ రియంబర్స్‌మెంట్ సమస్యలకు చక్కని వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎఒ పిహెచ్ జిఆర్ పాపారావు పాల్గొన్నారు.



భీమవరంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు గోపాలన్



తణుకులో..

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

ప్రజా సంఘాల నేతల పిలుపు

జిల్లాలో గ్రామీణ బంద్, సమ్మె విజయవంతం

ప్రజాశక్తి - భీమవరం

పదేళ్ల కాలంలో అన్ని రంగాలనూ అతలాకుతలం చేసి దేశాన్ని అధోగతి పాలు చేసిన బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపాలని ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో చిందిస్తున్న ప్రతి రక్తపుబొట్టుకూ మోడీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, జాతీయ కార్మిక సంఘాల్లో భాగంగా భీమవరంలో చేపట్టిన గ్రామీణ బంద్ విజయవంతమైంది. కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు, వివిధ కార్మిక రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాల నేతలు బంద్‌లో భాగస్వాములయ్యారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన ర్యాలీ చేశారు. ఈ ప్రదర్శన పాత బస్టాండ్, వెంకటేశ్వర స్వామిగుడి, బొంబాయి స్వీట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్, పోలీస్ బొమ్మ సెంటర్, కొత్త బస్టాండ్ వరకూ సాగింది. దారిపొడవునా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై చేసిన నినాదాలు హోరెత్తాయి. ప్రకాశం చౌక్‌లో ఏర్పాటు చేసిన సభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెఎన్‌వి.గోపాలన్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు, రైతు సంఘాల రాష్ట్ర నాయకులు లంకా కృష్ణమూర్తి, చింతకాయల బాబూరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయకుండా స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వడం దేశ ప్రజలను మోసం చేయడమే అన్నారు. రానున్న ఎన్నికల్లో మోడీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ఎఫ్‌ఎంఆర్‌ఎఐ రాష్ట్ర నాయకులు పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠరావు, రైతు సంఘం నాయకులు దండు శ్రీనివాసరాజు, ఎం.సీతారాంప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇంజేటి శ్రీనివాస్, డి.త్రిమూర్తులు, చల్లబోయిన వెంకటేశ్వరరావు, కె.సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, బి.వరలక్ష్మి, సామంతుల ఉదయభాస్కర్, కె.కృష్ణ, డి.నాగు, కె.కోదండమ్ పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో..

తాడేపల్లిగూడెం : కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌కె గ్రౌండ్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు కర్రేడ్డి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, అధ్యక్షులు జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, పబ్బాని సురేష్, శిద్దిరెడ్డి శేషుబాబు, శ్రీను, పెనుగంటి దుర్గ, నాగేంద్రబాబు, గొర్రెల సతీష్ కుమార్ పాల్గొన్నారు.

నరసాపురం : వ్యవసాయ కార్పొరేట్లకు అప్పగించిన మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కవురు పెద్దిరాజు డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నరసాపురంలో నిరసన తెలిపారు. బస్టాండ్ సెంటర్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు, పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, జల్లి రామ్మోహనరావు, బొక్కా శ్రీనివాస్, గుబ్బల నాగేశ్వరరావు, నోముల కొండ పాల్గొన్నారు.

ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్, పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయరావు, సానబోయిన ఫణి రాజు, గుమ్మడి శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నెక్కంటి సుబ్బారావు పాల్గొన్నారు.

తణుకురూరల్ : దేశానికి అన్నం పెట్టే రైతులు, సంపద సృష్టి కర్తలని, కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వ మనుగడా సాగదని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, ఎఐటియుసి జిల్లా నాయకులు బొద్దాని నాగరాజు హెచ్చరించారు. సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో నరేంద్ర సెంటర్ నుంచి కోర్టు, బిఎస్ఎన్ఎల్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో గార రంగారావు, పి.దక్షిణామూర్తి, పిఎల్ నర్సింహారావు, మందుల ముత్తయ్య, వి.ఎ.రాజు, ఎన్.ఆదినారాయణ, సంకు మనోరమ, అడ్డగర్ల అజయకుమారి, గిద్దా అన్నపూర్ణ, గంట్రాపు శ్రీను పాల్గొన్నారు.

పాలకొల్లు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పాలకొల్లులో వివిధ కార్మిక సంస్థలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిఐటియు మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, కార్మిక నేతలు గుబ్బల సత్యనారాయణ, గంగరాజు, పురుషోత్తం, జి.వెంకటేశ్వరరావు, ఆకుల ప్రసాద్, వీర సత్యనారాయణ, టి.సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నరసాపురంలో..



పాలకొల్లులో..

యుటిఎఫ్ నేతలకు నోటీసులు

ప్రజాశక్తి - నరసాపురం

ఈ నెల 18వ తేదీన ఎపి సిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో చేపట్టనున్న ధర్నాకు వెళ్లొద్దంటూ యుటిఎఫ్ నాయకులకు నరసాపురం పోలీసులు శుక్రవారం నోటీసులు అందజేశారు. ఈ మేరకు యుటిఎఫ్ నేతలకు నోటీసులు ఇవ్వడాన్ని సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.మార్కండేయులు ఖండించారు. నాయకులు అరెస్ట్ చేయడం, నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు.




యుటిఎఫ్ నాయకులకు నోటీసులు ఇస్తున్న పోలీసులు

ఆత్మీయతకు మారుపేరు పశ్చిమ

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా ఆత్మీయతకు మారుపేరని, ఎటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టినా అందరూ సంపూర్ణ సహకారం అందిస్తారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రశాంతిని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, శ్రీ వెంకటేశ్వరస్వామి మందిరం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రశాంతిని సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేసే అభివృద్ధి, దాతృత్వ కార్యక్రమాలు అద్వితీయమని, భీమవరం జిల్లా కేంద్రం అయినప్పటి నుంచి చైతన్య కార్యక్రమాలకు అందరి సహకారం మరువలేనిదని అన్నారు.



కలెక్టర్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి శివనారాయణ రెడ్డి

ప్రజలకు విస్తృత సేవలందించాలి

జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి శివన్నారాయణ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు, మార్పులు సేవలను ప్రజలకు విస్తృతంగా అందించాలని జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లకు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలకు ఆధార్ నమోదుపై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందించేందుకు నిరుపేదలకు ఆధార్ కార్డు మూలమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు నెలకొల్పిందన్నారు. మీ పరిధిలో కొత్తగా ఆధార్ నమోదు చేయడం, తప్పులుంటే సరిచేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, ఆధార్ స్టేట్ కో ఆర్డినేటర్ వి.సుందరం, సహాయ సంచాలకులు బి.బాలు ప్రసాద్, జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్.సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాల భవనం నిర్మించాలని నిరసన

ప్రజాశక్తి - ఉండి

తమ గ్రామంలో వెంటనే ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని అర్తమూరు గ్రామ సర్పంచి గోనబోయిన వీర్రాజు, ఎంపిటిసి సభ్యులు దంగేటి రామలింగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో వారు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచి, ఎంపిటిసి మాట్లాడుతూ ఇప్పటివరకు అర్తమూరులో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని మిషనరీ స్కూలులో ఎలిమెంటరీ విద్యార్థులకు ఉపాధ్యాయులు తరగతులను నిర్వహించేవారన్నారు. ఇటీవల ఆ పాఠశాలకు విద్యుత్ బిల్లు కట్టలేదని అధికారులు కనెక్షన్‌ను తొలగించడంతో విద్యార్థుల అవస్థలు తెలుసుకున్న తాము విద్యుత్ అధికారులతో మాట్లాడామని చెప్పారు. ప్రభుత్వ సంస్థలకు విద్యుత్ సౌకర్యాన్ని తిరిగి అందిస్తామని, ప్రయివేట్ విద్యా సంస్థలకు తక్షణమే బిల్లులు చెల్లించాల్సిందేనని చెప్పడంతో విషయాన్ని ఎంఇఒ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్థలం పంచాయతీ ద్వారా ఇప్పిస్తే తాము పాఠశాల నిర్మించేందుకు సిద్ధమని ఎంఇఒ తెలిపారన్నారు. 20 సెంట్ల భూమిని సేకరించి గ్రామపంచాయతీలో, మండల పరిషత్‌లో తీర్మానించగా ఇప్పుడు విద్యాశాఖాధికారులు కాలయాపన చేస్తూ తమను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారన్నారు. విసిగిపోయిన తాము పెదకాపవరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా తమను పట్టించుకోకుండా విషయం మాట్లాడకుండా వెళ్లిపోయారన్నారు. దీంతో తాము విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశపరిచి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ రామకూరు ఏసమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాఠశాల నిర్మించాలని విద్యార్థులతో నిరసన తెలుపుతున్న సర్పంచి

ఉద్యోగులకు ఆర్థిక బకాయిలు చెల్లించాలి



పాలకొల్లులో..

కొనసాగిన నిరసన

ప్రజాశక్తి - పాలకొల్లు

ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యోగుల జెఎసి సభ్యులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. పాలకొల్లు జెఎసి ఛైర్మన్ గుడాల హరిబాబు అధ్యక్షతన వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ జిపిఎఫ్, ఎపి జిఎల్ఐ, సరెండర్ లీవ్స్, డిఎ ఎరియర్స్, 11వ పిఆర్‌సికి సంబంధించి ఏరియర్స్ బకాయిలు నగదు రూపంలో చెల్లించేందుకు కాలయాపన జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఈ నిరసన కార్యక్రమాలు 20వ తేదీ వరకూ జరుగుతాయని, 27న చలో విజయవాడ జరగనుందని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నేత లక్ష్మీనారాయణ, జెఎసి కార్యదర్శి మురళీకృష్ణ, మున్సిపల్ సంఘం కార్యదర్శి ముచ్చర్ల రామకృష్ణ ప్రసాద్, ఎపిటిఎఫ్ నేత రాంబాబు పాల్గొన్నారు.

నరసాపురం : ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని జెఎసి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ మేరకు భోజన విరామ సమయంలో ఎన్‌సిసి కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. అలాగే ఎల్‌బి.చర్ల పిహెచ్‌సి వద్ద వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ నెల 17న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సుమారు 100 మందితో నిరసన తెలియజేస్తామని జెఎసి అధ్యక్షుడు మామిళ్ల రామ సుబ్బారావు తెలిపారు.

తణుకు రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ.రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తణుకు నం.3 పాఠశాల వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొగల్తూరు: తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలో ఉపాధ్యాయులు శుక్రవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యమ కార్యాచరణ విజయవంతం చేశారని జెఎసి నాయకులు చింతపల్లి కృష్ణ మోహన్ సూచించారు.



నరసాపురంలో..

ఎస్‌ఐగా ఎంపికైన సోనీకి అభినందన

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని వేములదీవి గ్రామానికి చెందిన బొక్క వెంకటేశ్వరరావు, సరోజినీ దంపతుల కుమార్తె సోనీ 2023 ఎపి ఎస్ఐ ఎంపికలో విజేతగా నిలిచారు. సోనీ పదో తరగతి వరకు కాపులకొడప హైస్కూల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ విద్యను శ్రీ సూర్య జూనియర్, డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. చిన్ననాటి నుంచి సామాజిక సేవపై మక్కువ ఉండటంతో ప్రభుత్వ సేవాపరమైన ఉద్యోగం పొందాలని లక్ష్యంగా పెట్టుకుని ఎస్ఐ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా సోనీని శ్రీసూర్య విద్యాసంస్థల అధినేత ఘంటసాల బ్రహ్మాజీ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందించారు. సోనీ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీలో కోర్సు సబ్జెక్టులే కాక అర్థమెటిక్ రీజనింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి కార్యక్రమాలు కళాశాల టైం టేబుల్‌లో ఉంచి నిర్వహించడం వల్ల ఈ పరిజ్ఞానం నా ఎంపికలో ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. కళాశాలలోని ప్రతి అధ్యాపకులు నన్ను ఎంతగానో ప్రోత్సహించి లక్ష్యం చేరేందుకు దోహదపడ్డారని, అందుకు శ్రీ సూర్య కళాశాలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పారు. ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ తమ కళాశాలలో చాలామంది విద్యార్థులు కానిస్టేబుల్, టీచర్స్, సచివాలయ ఉద్యోగులు, ఎస్ఐ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, గ్రూప్స్ ఆఫీసర్, రెవెన్యూ ఉద్యోగులు, పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలకు ఎంపికై ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు.



ఎస్‌ఐగా ఎంపికైన సోనీని సత్కరిస్తున్న సూర్య యాజమాన్యం

క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలు : ఎంఇఒ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పాఠశాల స్థాయి నుంచే విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయని మండల విద్యాశాఖ అధికారి పిఎంకె.జ్యోతి అన్నారు. ఇటీవల అపుస్మా ఆధ్వర్యంలో ప్రయివేటు పాఠశాలలకు నిర్వహించిన జోన్‌స్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన వారికి శుక్రవారం లయన్స్ క్లబ్ హాల్లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ జ్యోతి మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలల్లో కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడా పోటీలకు ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమన్నారు. క్రీడా పోటీల్లో కృషి, పట్టుదలతో పాల్గొంటే శారీరక, మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడితో ఉండే విద్యార్థులకు రోజుకు రెండు గంటల పాటు యోగా, వ్యాయామం, క్రీడల్లో పాల్గొంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఎంచుకున్న క్రీడల్లో విజయం సాధిస్తే ప్రతి విద్యార్థీ స్పోర్ట్స్ కోటాలో ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలు సులభంగా సాధించొచ్చని సూచించారు. అనంతరం ఎంఇఒ జ్యోతిని అపుస్మా నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జోన్ అధ్యక్షులు వాకలపూడి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శివశంకర్, కోశాధికారి చిరంజీవి, సుంకర శ్రీనివాస్, బొలిశెట్టి రాజేష్, అపుస్మా నాయకులు పాల్గొన్నారు.

అనంతలక్ష్మికి నాట్య కళావాసవీ అవార్డు

ప్రజాశక్తి - నరసాపురం

పెనుగొండ శ్రీ వాసవీ ధామ్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో విజయవాడకు చెందిన మువ్వ గోపాల కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాసవి నృత్య నీరాజన వేడుకల్లో నరసాపురం ఆది పరాశక్తి నృత్య నికేతన సంస్థ డైరెక్టర్, నాట్యాచారిణి వి.అనంతలక్ష్మి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతలక్ష్మికి నాట్య కళా వాసవీ అవార్డును నిర్వాహకులు సందిరాజు అరుణ కళ్యాణి సాయి నరసింహకృష్ణ దంపతులు అందించారు. నృత్య ప్రదర్శనలో అలరించిన ఆది పరాశక్తి నృత్య నికేతన సంస్థ విద్యార్థులకు, ప్రోత్సహించిన సంస్థ నిర్వాహకులు రంగినీడి భరణి, సుబ్బారావు దంపతులకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు.

గ్రామాలాభివృద్ధే లక్ష్యం : గ్రంధి

ప్రజాశక్తి - వీరవాసరం

గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వీరవాసరం, ఉత్తరపాలెం గ్రామాల్లో సుమారు రూ.2.12 కోట్ల అభివృద్ధి పనులు ఆయన శుక్రవారం ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీరవాసరం సంత మార్కెట్ వద్ద నిర్మించిన సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని, సంతమార్కెట్ షెడ్లను ప్రారంభించారు. పెదపేటలో రూ.60 లక్షలతో నిర్మించే సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఉత్తరపాలెం సచివాలయ భవనాన్ని ప్రారంభించి స్థలం ఇచ్చిన దాతలు చెన్ను సత్యనారాయణ, కోడి వీరన్న, సిహెచ్.వెంకటసత్యనారాయణ, కోడి అప్పారావు, పులి మురళీకృష్ణలను సత్కరించారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చికిలే మంగతాయారు, కోడి వరలక్ష్మి భీశెట్టి లక్ష్మి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, ఎంపిపి వైస్ ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిటిసీలు వీరవల్లి ఉషారాణి, జోను జ్యోత్స్నదేవి పాల్గొన్నారు.

వేగంగా రహదారుల నిర్మాణం

ప్రజాశక్తి - మొగల్తూరు

నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పేరుపాలెం నార్త్‌లో రూ.9 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు నరసాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి ఉమాబాలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ముత్యాలపల్లి, పేరుపాలెం నార్త్, మెళ్లపర్రు వరకు రూ.28 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారుల పనులు పరిశీలించారు.

నేడు ఆర్‌బికె, సచివాలయాలు ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు

మండలంలోని బల్లిపాడు, దగ్గులూరు, లంకలకోడేరు, అరట్లకట్ట, కాపవరం, వడ్లవానిపాలెం గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బికెలు వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ శనివారం ప్రారంభించనున్నారు. ముఖ్య అతిథిగా జెడ్‌పి ఛైర్‌పర్సన్ పద్మశ్రీ ప్రసాద్, నరసాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల పాల్గొంటారు.

తూర్పుతాళ్లులో 'హెల్దీ యూత్ ఫర్ హెల్దీ ఇండియన్'

ప్రజాశక్తి - నరసాపురం

సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో మండలంలోని తూర్పుతాళ్లులో కాకినాడ జెఎన్‌టియు ఆదేశాల మేరకు శుక్రవారం హెల్దీ యూత్ ఫర్ హెల్దీ ఇండియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపు ఈ నెల 22వ తేదీ వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సురేష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు.

పురపాలక సంఘం షాపులకు వేలంపాట

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం పురపాలక సంఘానికి సంబంధించి మండా సత్యనారాయణ మూర్తి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, ఫిష్ మార్కెట్ షాపులకు సంబంధించి 40 షాపు రూముల్లో 20 షాపు రూములకు (ఒకటి నుంచి పది, 31 నుంచి 40) శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఏడు షాపులకు పాటదారులు హెచ్చుపాటలు పాడారు. 13 (జనరల్ షాపులు- 9,షెడ్యూలు తెగలు-1, నాయీ బ్రాహ్మణులు -2 వికలాంగులు -1) షాపులకు పాటదారులు పాల్గొనకపోవడంతో వాయిదా వేశారు.

పలుచోట్ల 'ఇంటింటికి తెలుగుదేశం'

ప్రజాశక్తి - ఆకివీడు

చంద్రబాబు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు తమ పార్టీకి అధికారం ఇవ్వాలని ఎంఎల్ఎ మంతెన రామరాజు కోరారు. స్థానిక 8, 9, 12 వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారంలోకొచ్చాక చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో తహశీల్దార్ ప్రాంత ప్రజలు అక్కడకు చేరుకుని తమ ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను వేరే చోటుకు తరలించాలని కోరారు. డంపింగ్‌యార్డును పరిశీలించిన ఎంఎల్ఎ కమిషనర్‌ను ఆదేశించారు. చెత్త డంపింగ్‌కు ఇతర స్థలం ఎక్కడైనా చూస్తామని కమిషనర్ చెప్పారు.

గణపవరం : మండలంలోని వాకపల్లిలో శుక్రవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు పార్టీ మండలాధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. టిడిపి జిల్లా నాయకులు గన్ని వీరాంజనేయులు మాట్లాడారు.

'వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం'

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లు నియోజకవర్గంలో తలపెట్టిన మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా ఐదో రోజు శుక్రవారం భగ్గేశ్వరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామానాయుడు మాట్లాడుతూ జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కోడి విజయభాస్కర్, పాముల రజినికుమార్, రాయి ప్రసాద్, పి.శ్రీనివాసరాజు, అంగర వీరభద్రకుమార్, అందెకోట వీరబ్రహ్మం, నెక్కంటి ఆదినారాయణ, కవురు వెంకట సత్యనారాయణ, నీలి వీరభద్రం పాల్గొన్నారు.

'రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమే'

ప్రజాశక్తి - మొగల్తూరు

వైసిపిని సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పేరుపాలెంలో పార్టీ మండలాధ్యక్షుడు గుబ్బల నాగరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్, టిడిపి సీనియర్ నాయకుడు యతిరాజ రామ్మోహన్‌నాయుడు, మాజీ సర్పంచి కవురు ముత్యాలరావు, సత్తినేని త్రినాథ్, బాబ్జి, చల్లా సుబ్రహ్మణ్యం, పాల రాంబాబు పాల్గొన్నారు.

నేడు మొగల్తూరులో చీఫ్ విప్ పర్యటన

ప్రజాశక్తి - మొగల్తూరు

మండల కేంద్రమైన మొగల్తూరులో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శనివారం పర్యటిస్తున్నారని ఆయన కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

సిహెచ్.అగ్రహారంలో డ్రై డే

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సిహెచ్.అగ్రహారంలో శుక్రవారం పిప్పర వైద్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిపాడు ఆరోగ్య సహాయకులు నామాల రాజు మాట్లాడుతూ దోమల నివారణపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

ఉండి : మండల వ్యాప్తంగా శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలోకి పలువురు

భీమవరం రూరల్ : మండలంలోని కోజిలీవాడ గ్రామానికి చెందిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఆ గ్రామ వైస్ సర్పంచి నాగరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

గ్రామీణ భారత్ బంద్, సమ్మె విజయవంతం

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన గళం వినిపించిన కార్మికులు, రైతులు



ఆచంటలో...

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో శుక్రవారం గ్రామీణ భారత్ బంద్, సమ్మె నిర్వహించారు. ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొని నిరసన తెలిపారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట నియోజకవర్గంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తొలుత పెనుమంట్ర మండలం పోలమూరు గ్రామంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ జెండా ఊపి మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభిం చారు. నియోజకవర్గంలో మెయిన్ సెంటర్‌లో నిర్వహిం చిన బహిరంగ సభలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ ర్యాలీ పోలమూరు, మాముడూరు, రామేశ్వరం, పెనుమంట్ర, బ్రాహ్మణచెరువు, ఆలమూరు మీదుగా కొమ్ముచిక్కాల, కవిటం, పోడూరు, ఎంఎంపాడు, వేమవరం పెంట, ఆచంట వేమవరం చేరుకుంది. అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు గుత్తుల రంగారావు ఇంటి వద్ద కార్మికులకు భోజన సదుపాయం కల్పించారు. అనంతరం పెనుమంచిలి, ఆచంటటౌన్, కొడ మంచిలి,



ఉండిలో...

చిన్నమల్లం, నడిపూడి, సిద్ధాంతం, వడలి, చెరుకు వాడ మీదుగా పెనుగొండకు, మార్టేరు సెంటర్‌కు చేరుకుని బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, సిఐటియు మండల కార్యదరి కె.ప్రసాద్ శ్రీనివాస్, బత్తుల విజయకు మార్, సిఐటియు జిల్లా నాయకులు పిల్లి ప్రసాద్, వ్యవసా య కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ పాదుషా పాల్గొన్నారు.

కాళ్ల : సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ సందర్భంగా కాళ్ల తహశీల్దార్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండలాధ్యక్ష కార్యదర్శులు గొర్ల రామకృష్ణ, మండా సూరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దావులూరి మార్తమ్మ, ఝాన్సీరాణి, వెంకటేశ్వర రావు, దగ్గులూరి అనిత, అమరావతి పాల్గొన్నారు.

పాలకోడేరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి నినాదాలు చేశారు. అక్కడ నుంచి రావి చెట్టు సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి గోపాలకృష్ణరాజు, మరగని వెంకటే శ్వరరావు, కెవి.రమణ, డి.తిలక్, వెంకట్రావు, టి.రామకృష్ణ, కె.ఆనంద్, రామకృష్ణ, డి.మరియమ్మ పాల్గొన్నారు.

ఉండి : ఉండి మెయిన్ సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండలాధ్యక్ష, కార్యదర్శులు ధనికొండ శ్రీనివాస్, కొట్టాడ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపీ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామకూరి వెంకటరత్నం, టైలర్స్ యూనియన్ నాయకులు చీరల శేషు, కెవిపిఎస్ నాయకులు మేడపాటి ప్రశాంత్, సిఐటియు నాయకులు వెంకన్న బాబు, సావు వెంకన్న పాల్గొన్నారు.



ఆకివీడులో...

వీరవాసరం : వీరవాసరంలో రైతులు, కార్మికులు, స్కీం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి సత్యనారాయణ, బి.వాసుదేవరావు, సత్తిబాబు, వరలక్ష్మి, రాము, నారాయణమూర్తి పాల్గొన్నారు.

గణపవరం : గణపవరంలో సిఐటియు, రైతుసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సి, సిఐటియు మండలాధ్యక్షులు ఎం.పెంటారావు, ఎ.రామారావు, బి.మణికంఠ, వి.నాగరాజు, బి.సాయి, ఎండి హసీనాబేగం, బి.రామకోటి, కెవి.సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని కేశవరం, మల్లపురాజుపేటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సిఐటియు మండల కార్యదర్శి పి.గోవిందు, కౌలురైతు సంఘం నాయుకులు పి.నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరాలశెట్టి రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్.సం జీవరావు, ఎం.సూర్యారావు, జి.శ్రీనివాస్, పి.అంజిబాబు, జె.సత్యనారాయణ, ఎ.రాముడు, కె.బాబు పాల్గొన్నారు.

అత్తిలి : రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అత్తిలి సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, సిఐటియు మండల కన్వీనర్ ధర్మేంద్ర మాట్లాడారు. సిఐటియు నాయకులు, కౌలురైతుల సంఘం నాయకులు పి.మా ధవి, ఎ.మల్లీశ్వరి, ఎ.సత్యనారాయణ, ఎం.సురేష్, పి.బ్రహ్మం, బి.సత్యనారాయణ, బి.రామకృష్ణ, ఎస్.దీపికా పాల్గొన్నారు.

ఆకివీడు : స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు సిఐటియు మండ లాధ్యక్షులు అధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత ప్రజా సంఘాల కార్యాలయం నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు బర్నాల అప్పలనాయుడు, టి.రమణ, ముత్తు, పాండురంగారావు, ఆదినారాయణ, వాసు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : ఇరగవరం మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు అడ్డగర్ల అజయకుమారి, సిపిఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇల్లిందరపర్తి సత్యనారాయణ, తమరపల్లి ముసలయ్య, నాగబాబు, పిల్లి కోటేశ్వరరావు, ఎం.గోపావతి, విజయకుమారి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : మండలంలోని నీలాద్రిపురంలో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆమంచి సత్యనారాయణ, అబ్బులు, ఐద్వా నాయకురాలు పి.జయమ్మ, చిటికెన దుర్గాప్రసాద్, వెంపలి శేషారావు, తాడేపల్లి అంజిబాబు, తాడిపల్లి



వీరవాసరంలో..

వెంకటరావు, కోమాల సుబ్బారావు, సొరగాని రామారావు, బి.సురేష్, సత్యనారాయణ, దాసరి సింహాచలం, కోటయ్య పి.గంగరాజు పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాతిరెడ్డి జార్జి, దేవ సుధాకర్, సరిపల్లి జయప్రభ, ఎం.సుబ్బారావు, గొల్ల ఏడుకొండలు, గూడూరి ఆంజనేయులు, పి.జార్జిబాబు, మురాల రాజేష్, పి.ఆనంద్, టి.లక్కీ పాల్గొన్నారు.

రైతులపై నిరంకుశత్వానికి నిరసనగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పెనుగొండ

చలో ఢిల్లీ చేపట్టిన రైతులపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాలు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మద్దతు ధర హామీని నెరవేర్చాలన్నారు. రైతు రుణాలు పూర్తిగా రద్దు చేయాలని, రైతులకు, వ్యవసాయ కూలీలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆకుల హరేరామ్, కె.సుబ్బరాజు, సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ పాదుషా, తొంటా సత్యనారాయణ పాల్గొన్నారు.



పెనుగొండ : ర్యాలీలో మాట్లాడుతున్న గోపాలన్

పెనుమంట్ర : చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన పలు రాష్ట్రాల రైతాంగానికి వ్యవసాయ, కార్మిక సంఘాల కార్మికులు సంఘీభావం తెలిపారు. మండలంలోని పోలమూరులో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మార్టేరు వరకు ర్యాలీ నిర్వహించి సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాసప్రసాద్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.గోపాలన్, సిఐటియు నాయకులు పిల్లి ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు బత్తుల విజయ్, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కె.తులసి, ఆశావర్కర్లు, మార్టేరు వరి పరిశోధన స్థానం కార్మికులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని నరసాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరసింహారావు ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్, ఎవర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంకు వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ బ్యాంకుల అందించే పొదుపు, రుణ, బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రాయపేట బ్రాంచ్ మేనేజర్ తిమోతి, ఆకివీడు సిఎఫ్ఎల్ కౌన్సిలర్ జెబి.షాజర్, నరసాపురం సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు బి.శిరీష, కె.రాజాబాబు పాల్గొన్నారు

'జలజీవన్' పనులు పరిశీలన

ప్రజాశక్తి - ఉండి

ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని రామ్‌సేన్‌నేగి అన్నారు. ఉండి, కోలమూరు గ్రామాల్లో జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ మిషన్‌లో జరుగుతున్న కార్యక్రమాలను రామ్ సేన్ నేగి ఆధ్వర్యంలోని కేంద్ర బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర బృంద సభ్యులు మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో పలు కార్యాలయాల మరుగుదొడ్లను పరిశీలించి పలు రకాల సూచనలను ఇచ్చారు. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం, బ్యాంకు ఖాతాలు, తాగునీటి యూజర్ ఛార్జీలపై నివేదికను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు రాఘవేంద్ర, ఎడ్వర్డ్, రామలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎఎస్ఎ రామస్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రవీంద్ర, మండల విస్తరణాధికారి ఎ.కొండలరావు, ఆర్‌డబ్ల్యుఎస్ సహాయక ఇంజినీర్ బి.శ్రీనివాసరావు, జలజీవన్ మిషన్ కో-ఆర్డినేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

20 నుంచి సకల జనుల చైతన్య పాదయాత్ర

ప్రజాశక్తి - తణుకు

భవిష్యత్తు కోసం సకల జనుల చైతన్య పాదయాత్ర చేపడుతున్నట్లు తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. శుక్రవారం ఆయన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన అత్తిలి మండలం కె.సముద్రపుగట్టు నుంచి పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. పట్టణానికి చెందిన పలువురు యువకులు టిడిపిలోకి చేరారు. వీరికి రాధాకృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఫ్లెక్సీలు తొలగించడంపై నిరసన

పట్టణంలో తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారని రాధాకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. టిడిపి ఫ్లెక్సీలు కాకుండా అన్ని పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పురపాలక సంఘం పరిధిలో రెండో వార్డు చలవపేటలో రూ.12 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఛైర్‌పర్సన్ వెంకటరమణ, నరసాపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి ఉమాబాలతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రూ.3.30 కోట్లతో నిర్మిస్తున్న ఆడిటోరియాన్ని (కళ్యాణ మండపం) పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ పట్టణంలో రెండో వార్డు లోతట్టు ప్రాంతమైన చలవపేటలో రూ.12 లక్షలతో సిమెంట్ నిర్మించామన్నారు. రూ.3.30 కోట్లతో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా మున్సిపల్ ఆడిటోరియం (కళ్యాణ మండపం) నిర్మిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో తాగునీటి ప్రాజెక్టు అభివృద్ధి పనులు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఏడిది కోట సత్యనారాయణ, కౌన్సిలర్లు కేసరి గంగరాజు, జిల్లెల్ల దిలీప్, వంగ శ్రీకాంత్ (కన్న), గోరు సత్తిబాబు, మల్లాడి బుజ్జి, కాగిత సత్యవాణి, మున్సిపల్ డిఇఆర్.రమేష్‌బాబు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఎండలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలో తెల్లవారుజామున మంచు కురవడం క్రమేపీ ఎండ ప్రభావం పెరుగుతోంది. ఫిబ్రవరి నెల రెండో వారంలోనే పగటి ఉష్ణోగ్రతలు క్రమేపి పెరుగుతున్నాయి. దీంతో రహదారులపై మధ్యాహ్నం ప్రయాణికుల సంఖ్య క్రమేపీ తగ్గుతుంది. ఉదయం పూట తమ పనులు చూసుకుని ప్రజలు త్వరగా ఇంటికి వెళ న్నారు. పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్, పాలకొల్లు పిపి రోడ్డుతో పాటు అన్ని రోడ్లు మధ్యాహ్నం నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క వివాహ వేడుకలు ముమ్మరంగా జరుగుతున్న తప్పని పరిస్థితుల్లో ముఖ్యమైన వివాహాలకు మాత్రమే ఎండ ప్రభావం ఉన్నా హాజరవుతున్నారు.



పాలకొల్లులో నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

నేడు రోటరీ క్లబ్ నూతన భవనం ప్రారంభం

పాలకొల్లు రూరల్ : పాలకొల్లు రోటరీ క్లబ్ నూతన భవనాన్ని శనివారం ప్రారంభించనున్నారు. దీంతో క్లబ్ సభ్యుల్లో ఉత్సాహం పెల్లుబికింది. క్లబ్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వారోత్సవాల వేడుకల్లో సొంత భవనంలోకి అడుగు పెట్టబోతున్నారు. దాతల సహకారంతో క్లబ్ సొంత భవనం నిర్మించుకునేందుకు రోటరీ కమ్యూనిటీ సర్వీస్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మద్దాల రాంప్రసాద్, కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి యిమిడి రాజేష్, ఇతర కార్యవర్గం, రోటరీ కార్యవర్గం కృషి చేసింది. ఈ నూతన భవనాన్ని జిల్లా మాజీ గవర్నర్ లక్కరాజు సత్యనారాయన్ (టిక్కు) శనివారం ప్రారంభించనున్నారు. శుక్రవారం సీనియర్ జర్నలిస్టులు ముత్యాల శ్రీనివాస్, ఎంఎంబి.సాంబశివరావు, తమ్మినీడి మురళీకృష్ణ, జెఎన్.ప్రసాద్, డిఎస్‌శాంతిలను సత్కరించారు.

దంతాల పట్ల శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - ఆకివీడు

దంతాల సంరక్షణకు ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదర్శ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోటుపల్లి శ్రీనివాస్ సూచించారు. ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భీమవరం విష్ణు దంత కళాశాల వైద్యులతో స్థానిక సరోజినీనాయుడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సీనియర్ దాసరి సత్యనారాయణ, ఐ.సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర పాల్గొన్నారు.

'వైసిపిది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం'

పోడూరు : ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి చరమ గీతం పాడాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. ప్రజల వద్దకు పితాని పాదయాత్రలో భాగంగా మండలం లోని పి.పోలవరం, జగన్నాథపురంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి హయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం డిపోలో ఈ నెల 17వ తేదీ శనివారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు నరసాపురం డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్నరెడ్డి తెలిపారు. ప్రయాణికులకు ఆర్‌టిసి వారు అందిస్తున్న ప్రజా రవాణా, కార్గో సేవలు, కార్గో డోర్ డెలివరీ గురించి, విద్యార్థులకు రాయితీలు, శుభకార్యాలకు, విహారయాత్రకు ప్రత్యేక బస్సులు, సిబ్బంది ప్రవర్తన, సూచనలు, ఫిర్యాదులు, అందించడానికి వీలుగా శనివారం 11 గంటల నుంచి 12 గంటల వరకు 9959225486కి ఫోన్ చేసి సమస్యలను తెలియజేయాలని చెప్పారు.

నరసాపురంలో అన్నసమారాధన

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం లలితా ఘాట్‌లో సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం అన్నసమారాధన నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలంలోని పేరుపాలెం నార్త్, దేవుని తోట గ్రామంలో ఉన్న కోదండ రామాలయం మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొత్తూరు రామరాజు, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్, నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్‌నాయుడు, టిడిపి మండలాధ్యక్షుడు గుబ్బల నాగరాజు పాల్గొన్నారు.